## శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం

**అడ్మిన్  ఆఫీసు , ములుగు (గ్రామం & మండలం), సిద్దిపేట్ జిల్లా – తెలంగాణ**

# తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**14-05-2026 నుండి 20-05-2026**

**గత రెండు రోజుల వాతావరణం**

రాష్ట్రంలో గత రెండు రోజులుగా వాతావరణం పొడిగా కొనసాగింది. గరిష్ట ఉష్ణోగ్రతలు 36 నుండి 38 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రతలు 26 నుండి 28 డిగ్రీల సెల్సియస్ గాను నమోదయ్యాయి.

**వచ్చే ఐదు రోజుల వాతావరణ సూచన**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం పగటి ఉష్ణోగ్రతలు 38 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు 28 నుండి 30 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**కూరగాయలు**

- తీవ్రమైన ఎండ నుండి మొక్కలను రక్షించడానికి 50% షేడ్‌నెట్ లేదా కొబ్బరి ఆకులు/అగ్రో షేడ్‌తో తాత్కాలిక నీడను ఏర్పాటు చేయాలి.
- అకస్మాత్తుగా వర్షాలు మరియు గాలివానలు వచ్చే అవకాశం ఉంది కావున అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.
- ఉదయం లేదా సాయంత్రం సమయంలో అవసరానికి అనుగుణంగా నీరు పెట్టాలి. దిని వలన నీరు ఆవిరి కాకుండా మరియు నేల తేమను కాపాడుకోవచ్చు
- అధిక ఉష్ణోగ్రతల సమయంలో అధిక మోతాదులో నత్రజని ఎరువులను వేయకూడదు. అవసరమైతే నీటిలో కరిగే ఎరువులను తేలికపాటి ఆకుల పిచికారీ రూపంలో ఉపయోగించాలి.
- ఎకరాకు 20 పసుపు + 20 నీలం జిగురు అట్టలు ఏర్పాటు చేసి వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేసే తెల్లదోమ, తామర పురుగులను నియంత్రించాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులను మరియు వైరస్ తెగుళ్ల వాహకాలను నివారించడానికి ఇమిడాక్లోప్రిడ్ @ 0.3 మి.లీ/లీ లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/లీ పిచికారీ చేయాలి
- కాయ తొలిచె పురుగులు మరియు పాము పొడ నియంత్రణకు ఫ్లుబెండియమైడ్ + థియాక్లోప్రిడ్ @ 0.5 మి.లీ/లీ లేదా స్పినోసాడ్ @ 0.3 మి.లీ/లీ పిచికారీ చేయాలి
- అధిక ఉష్ణోగ్రతలలో వేప నూనె లేదా సేంద్రీయ మందులు ఉపయోగించడం మంచిది.
- **మిరప**

  **కోత అనంతరం వేసవి సూచనలు**

  - ఎండిన, వైరస్ మరియు వ్యాధిగ్రస్తమైన మిరప మొక్కలను పొలం నుండి తొలగించి నాశనం చేయాలి.
  - నేలలోని పురుగులు మరియు వ్యాధికారకాలను ఎండకు బయటపెట్టేందుకు లోతైన వేసవి దుక్కి చేయాలి.
  - పంట అవశేషాలు మరియు కలుపు మొక్కలను తొలగించి, అదే పొలంలో వరుసగా మిరప సాగు చేయకుండా చూడాలి.
  - నేల ఆరోగ్యం మెరుగుపడేందుకు భూమి సిద్ధం సమయంలో బాగా కుళ్లిన పశువుల ఎరువు/కంపోస్ట్ మరియు వేపపిండి వేయాలి

- **బంగాళదుంప** - మార్కెట్‌కు పంపే ముందు గడ్డలను గ్రేడింగ్ (రకాలుగా విభజించడం) చేయండి; పాడైపోయిన లేదా దెబ్బతిన్న గడ్డలను ఏరివేసి చల్లని ప్రదేశంలో భద్రపరచండి.

## పండ్లు

- **మామిడి**
    - బాగా తయారైన లేత ఆకుపచ్చ రంగు కల్గిన పండ్లను మాత్రమే కోయాలి.
    - ఉష్ణోగ్రత తక్కువగా ఉండే ఉదయం లేదా సాయంత్రం సమయంలో కాయలను కోయాలి.
    - కాయలను 6 నుండి 7 సెంటీ మీటర్ల కాడతో కోయవలెను. భూమికి దగ్గరగా వున్నకాయలను 2- 3 సెంటీమీటర్ల కాడతో కోయాలి. తద్వారా సొన స్రవించుట వల్ల హాని జరగకుండా కాయకాడ కనీసం 2 సెం.మీ. పొడవు ఉండేలా చూడాలి.
    - కోసిన పండ్లలో సొన తొలగించి, ప్రీ-కూలింగ్ చేయాలి, ఈ సమయంలో కాయల పైన చిన్నమచ్చ గాని లేదా చిన్నదెబ్బ గాని తగిలిన యెడల అవి నిరాకరించబడతాయి.
    - సరాసరి 300-350 గ్రాములు తూగిన కాయలను గ్రేడింగ్కి ఎన్నుకోవాలి.
- **జామ** - టీ దోమ మరియు కాంకర్ యొక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోత్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + (కార్బెండజిమ్ + మాంకోజెబ్)@ 2 గ్రా/లీ చొప్పున పిచికారీ చేయాలి.

- **నిమ్మ మరియు బత్తాయి**
    - నిమ్మ మరియు బత్తాయి తోటలలో కాయ రాలకుండా నివారించడానికి మరియు కాయచక్కగా పెరగడానికి నేలలో తగినంత తేమ ఉండేలా చూడాలి.
    - నిమ్మ మరియు బత్తాయి తోటలలో, పూర్తిగా పక్వానికి వచ్చిన ''కత్తెరకాపు'' పండ్లను కోసి మార్కెట్ చేసుకోవా .
    - నిమ్మలో సిట్రస్క్యాంకర్/గజ్జి తెగులు గమనించినట్లయితే, తెగులు సోకిన కొమ్మలు మరియు ఆకులను తొలగించి నాశనం చేయాలి. కాపర్ ఆక్సిక్లోరైడ్ 50 WP @ 30 g + స్ట్రెప్టోసైక్లిన్ 1 g 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- **నేరేడు** - మే నెలలో పండ్లు ఊరే దశలో, ఎకరానికి 2–3 కిలోల కాల్షియం నైట్రేట్ ను ఫర్టిగేషన్ ద్వారా ఇవ్వాలి. దీనివల్ల పంటకు కాల్షియం మరియు నైట్రోజన్ సమృద్ధిగా అందడంతో పండ్ల నాణ్యత, పరిమాణం మెరుగుపడటంతో పాటు పగుళ్లు తగ్గి, నిల్వ సామర్థ్యం పెరుగుతుంది.

**ఔషధ మరియు సుగంధ మొక్కల పరిశోధన స్థానం:**

- **అలొవెరా** - పంట కోత అనంతరం పొలంలో మిగిలిన కాండాల వద్ద నుండి ఆకులు మళ్లీ పునర్వృద్ధి చెందుతాయి. అందువల్ల ఈ పంటను సంవత్సరానికి 3 సార్లు కోత చేయవచ్చు.
- **అశ్వగంధ** - తక్కువ మొక్కలను తొలగించే థిన్నింగ్ ప్రక్రియను 60 x 60 సెం.మీ లేదా 60 x 45 సెం.మీ దూరం పాటిస్తూ కొనసాగించాలి.
- **లెమన్‌గ్రాస్** - కలుపు మొక్కల పెరుగుదలను పరిశీలించాలి.
- **జెరానియం** - పంట కోత చేపట్టాలి.
- **పుదీనా** - పంట ప్రారంభ దశల్లో క్రమం తప్పకుండా నీటిపారుదల, కలుపు తొలగింపు మరియు గోతులు చేయడం నిర్దిష్ట వ్యవధుల్లో చేయాలి.
- **తులసి** - నేలలో తేమ నిల్వ ఉండేందుకు మల్చింగ్ వేసుకోవాలి. క్రమం తప్పకుండా నీటిపారుదల అందించాలి.
- **ధనియాలు** - పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **మెంతులు** - పంట పూత మరియు కాయ దశలో ఉన్నప్పుడు తేలికపాటి నీటి తడులు అందించాలి. కోత కోసిన తర్వాత, ఆ మొక్కలను పొలంలోనే 2 నుండి 3 రోజుల పాటు ఆరబెట్టాలి.
- **ఆయిల్ పామ్** - కొత్తగా నాటిన తోటలలోమొవ్వ కుళ్లుతెగులు పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఒకవేళ ఈ తెగులు లక్షణాలు కనిపిస్తే, తోటలోని అన్ని చెట్ల మొవ్వ భాగం తడిచేలా 300 మి.లీ నీటిలో 3 గ్రాముల క్లోరోతాలోనిల్ (కవచ్) లేదా 1 గ్రాము కార్బెండజిమ్ (బావిస్టిన్) కు 2 గ్రాముల స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ (ప్లాంటామైసిన్) కలిపిన మిశ్రమంతో తడపాలి.

**పూలు**

- **చామంతి** - చామంతిలో కొన కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చెయ్యాలి. అక్టోబర్ వరకు తల్లి మొక్కల నుండి మొక్కలను పెంచవచ్చు. 5-7 సెంటీమీటర్ల పొడవున్న కొమ్మ చివరి భాగాలను (Terminal cuttings) సేకరించి, వాటిని ప్రొట్రేలు (Protrays) లేదా నర్సరీ బెడ్స్‌లో నాటాలి. ఇలా నాటిన కొమ్మలు ఒక నెల లోపలే వేర్లు తొడిగి, వేరే చోట నాటడానికి (Transplanting) సిద్ధంగా ఉంటాయి.
- **బంతి** - బంతి లో నర్సరీ తయారీ ప్రోట్రేలలో లేదా బెడ్‌లలో చెయ్యాలి. బెడ్‌లకు ఎకరానికి 400 గ్రా మరియు ప్రోట్రేలలో F1 హైబ్రిడ్‌లకు 60 గ్రా విత్తన మోతాదు
- **మల్లె** - మార్చి నుండి ఆగస్టు వరకు క్లిష్టమైన పుష్పించే కాలం. తగినంత నీరు అవసరం. నేల పరిస్థితిని బట్టి వారానికి కనీసం రెండుసార్లు పూర్తిగా నీరు పెట్టండి.
- **లిల్లి** - లిల్లి లో నిద్రాణ కాలం. పువ్వులను ప్రోత్సహించవద్దు. వర్షాకాలం ప్రారంభానికి ముందు ఎరువుల బేసల్ మోతాదు వేయండి.